- డీఎస్సీ దరఖాస్తులు నేటి అర్ధరాత్రి నుంచే
- త్రైక్వాండో శిక్షణలో లిమ్కా రికార్డు
- విద్యాశాఖ ఉద్యోగుల కోసం 'ఈజీ' యాప్
- ఏఐ ప్లాట్‌ఫామ్స్‌కు అనుమతి తప్పనిసరి: కేంద్రం
- 10 న దేశవ్యాప్తంగా రైల్ రోకో

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 4.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 269 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

సోమవారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 6-23. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి ఉదయం 8-49 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: జ్యేష్ఠ సాయంత్రం 4-21 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-01 నుంచి ఉదయం 9-30 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-51 నుంచి పగలు 1-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: ఉదయం 7-23 నుంచి ఉదయం 9-01 వరకు, పూర్వాభాద్ర కార్తె పగలు 12-33 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




తెలంగాణభవన్‌లో ఆదివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్‌ఎస్ ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడుతున్న అధినేత కేసీఆర్. చిత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్

# కరీంనగర్‌లో కదనభేరి

## పార్లమెంట్ సమరానికి బీఆర్‌ఎస్ రెడీ..12న భారీ సభ

- ఎస్‌ఆర్‌ఆర్ గ్రౌండ్ నుంచే ప్రచారానికి శ్రీకారం
- ఇక బస్సుయాత్ర.. నియోజకవర్గాల్లో రోడ్‌షోలు
- బీఆర్‌ఎస్‌కు బలం ఇవ్వడమంటే తెలంగాణకే బలం
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్-బీజేపీ మధ్యే పోటీ
- హామీల అమలు కాంగ్రెస్‌కు తలకు మించిన భారం
- ప్రభుత్వం మారిన నెలకే కరెంటు, నీళ్లకు కటకట
- మేడిగడ్డ బరాజ్‌ను మంచిగ చేసి వాడుకోలేరా?
- బీజేపీకి మతపిచ్చి.. ఆ పార్టీ ప్రజలకు చేసిందేంది?
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో భేటీలో కేసీఆర్

*కొత్త ప్రభుత్వం కొలువుదీరి వంద రోజులు కాకముందే కరెంటు, నీళ్ల కటకటలు మొదలయ్యాయి. సాగునీరందక చాలాప్రాంతాల్లో ఎండిన పొలాలు దర్శనమిస్తున్నాయి. పంటలను పశువులకు వదిలేస్తున్నరు. సాగునీళ్లు వదలక భూగర్భ జలాలు కూడా రీచార్జ్ కాలేదు. బోర్లు కూడా వట్టిపోతున్నయ్. రైతుబంధు ఇంకా పడలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామన్న రుణమాఫీ ఇంకా చేయలేదు. ప్రజలంటే ప్రభుత్వానికి పట్టింపులేదు. కాంగ్రెస్ సర్కారులో ఇలాగే ఉంటుంది. రాష్ట్ర ప్రజలు పునరాలోచనలో పడ్డారు.*

*- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్*

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలకు బీఆర్‌ఎస్ సర్వసన్నద్ధమవుతున్నది. తొలినుంచి అచ్చొచ్చిన, సెంటిమెంట్‌గా భావించే కరీంనగర్ ఎస్ఆర్ఆర్ గ్రౌండ్ నుంచే కదనభేరి మోగించాలని నిర్ణయించింది. ఆ తరువాత వరుసగా లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటించాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. గతానికి భిన్నంగా ఈసారి పార్లమెంటు నియోజకవర్గాల్లో మండలస్థాయి వరకు ప్రచారం సాగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బస్సుయాత్రలు, రోడ్‌షోల ద్వారా ప్రజలను మరింత దగ్గరగా కలువనున్నారు. తెలంగాణభవన్‌లో 2వ పేజీలో

# మళ్లీ 6 బోర్ల రాంరెడ్డి

## ముషంపల్లి రైతుకు క'న్నీటి' కష్టాలు.. తోటను కాపాడుకునేందుకు మరో భగీరథ యత్నం





- సమైక్య పాలనలో సాగునీటి గోసకు ప్రతీక రాంరెడ్డి
- దుర్భిక్ష పరిస్థితులకు ఎదురొడ్డిన సాహసిగా గుర్తింపు
- వంద బోర్లు వేసి 'బోర్ల' రాంరెడ్డిగా మారిన రైతు
- 8 ఏండ్లు సాఫీగా సాగు.. ఇప్పుడు మళ్లీ మొదటికి!
- నీళ్లు లేక బత్తాయి తోట ఎండుతుండటంతో రంది
- లక్షన్నర ఖర్చుతో 6 బోర్లు.. 6 లక్షలతో పైప్‌లైన్
- ముషంపల్లి, ఎర్రబెల్లిలో ఇలాంటి రైతులెందరో!

సమైక్య పాలనలో దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు ఎవరూ చేయని సాహసం చేశారు బైరెడ్డి రాంరెడ్డి. ఏకంగా వందబోర్లేసి 'బోర్ల రాంరెడ్డి'గా స్థిరపడ్డారు. 8ఏండ్లుగా సాఫీగా సాగిన సాగు మళ్లీ ఇప్పుడు కరువు పాలైంది. కండ్లముందే పంట ఎండుతున్నది!

*కథ మొదటికొచ్చింది! రాజుకు మౌనభంగం కావడంతో భేతాళుడు మళ్లీ చెట్టెక్కాడు. పట్టువదలని విక్రమార్కుడిలా పంటలను కాపాడుకునేందుకు రాంరెడ్డి తిరిగి బోర్లేయడం మొదలుపెట్టారు.*

సాగు నీరందక ముషంపల్లి గోస అంతా ఇంతాకాదు. కండ్లముందే బత్తాయి తోటలు ఎండుతుంటే రైతులు దిక్కుతోచక చూస్తున్నారు. నీటిని తోడుకునేందుకు అప్పులు చేసి మరీ బోర్లేస్తున్నారు. బైరెడ్డి రాంరెడ్డి ఒక్కడే కాదు, చాలామంది రైతులది ఇదే పరిస్థితి. ఎవరిని కదలించినా కన్నీటి వ్యథే. బత్తాయి తోటలను కాపాడుకునేందుకు నెల రోజుల్లోనే 500కుపైగా బోర్లు వేసినట్టు గ్రామస్థులు చెప్తున్నారు. ఒక్కో బోరుకు సగటున 40 వేల ఖర్చు లెక్కేసినా మొత్తంగా రైతులు నెల రోజుల్లో రూ.2 కోట్లు ఖర్చు చేశారు. వీటిలో 50 బోర్లలోనే కొద్దిగా నీళ్లు పడ్డాయి. రెండు దశాబ్దాలనాటి కరువు పరిస్థితులు మళ్లీ చూస్తున్నామంటున్నారు రైతులు. 2

### ఇప్పటికే 13 బోర్లు వేసిన



*ఊళ్లో ఆరెకరాల బత్తాయి తోటున్నది. నీళ్లు లేక పంటంతా ఆగమైతున్నది. నెల రోజుల్లో 13 బోర్లు వేసిన. దాదాపు మూడు లక్షల వరకు ఖర్చయ్యింది. ఒక్కో బోరు 180 నుంచి 230 ఫీట్ల వరకు వేసినం. ఒక్క బోరు మాత్రమే ఇంచు నీళ్లు పోస్తున్నది. ప్రభుత్వం సాగర్ ఎడమ కాల్వకు నీళ్లిచ్చి ఉంటే భూగర్భజలాలు పెరిగి తోటలు ఎండిపోకుండా ఉండేవి.*

*-జెర్రిపోతుల జానయ్య, రైతు*



# ఇసుక కదలడం వల్లే..

## అంతర్గత ప్రవాహంతో మేడిగడ్డలో పిల్లర్ల కుంగుబాటు

- నీటి ప్రవాహ ఉద్ధృతి వల్లే కొట్టుకుపోయిన ఇసుక
- రెండుచోట్ల గ్యాప్.. ఫలితంగా కుంగిన పిల్లర్
- ఈఆర్టీ టెస్ట్‌లో నిర్మాణ సంస్థ ప్రాథమిక నిర్ధారణ
- ఫౌండేషన్‌ను పూర్తిస్థాయిలో పరీక్షించాల్సిందే
- ప్రభుత్వానికి నివేదికిచ్చేందుకు ఏజెన్సీ ససేమిరా

హైదరాబాద్, మార్చి 3(నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లోని 20వ పిల్లర్ కుంగుబాటునకు ప్రధానంగా అంతర్గత నీటి ప్రవాహమే (అండర్ పైపింగ్) కారణమని తెలిసింది. పిల్లర్ వద్ద వేసిన సెకంట్‌పైల్స్‌లో రెండుచోట్ల ఏర్పడిన లోపం వల్లే నీటి ప్రవాహం కొనసాగి పిల్లర్ కింది భాగంలో ఇసుకను తోడేసిందని ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో తేలినట్టు 3వ పేజీలో

### కాళేశ్వరంపై ఫైవ్‌మెన్ కమిటీ

- నిపుణుల కమిటీని నియమించిన ఎన్‌డీఎస్‌ఏ
- చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో ఏర్పాటు
- 6న బరాజ్ పరిశీలన.. 4 నెలల్లో పూర్తి నివేదిక

3









# మాడు పగులుడే!

- దంచికొట్టనున్న ఎండలు
- శివరాత్రికి ముందే వేసవి మంట
- వారంలోనే 40 డిగ్రీలకు చేరనున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఈ వేసవిలో సాధారణం కన్నా 5 డిగ్రీలు పెరిగే ప్రమాదం

2







# బీజేపీలో టికెట్ల మంటలు



- 9 మందితో తొలి జాబితా.. రాష్ట్ర ముఖ్యనేతల అసంతృప్తి
- 'హైదరాబాద్‌లో మొగోడే లేడా' అని రాజాసింగ్ వ్యాఖ్య
- మల్కాజిగిరిలో అలకబూనిన పలువురు నాయకులు
- నాగర్‌కర్నూల్, జహీరాబాద్‌లోనూ అసంతృప్తి సెగలే
- మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ టికెట్లపై ఉత్కంఠ

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల తొలి జాబితా రాష్ట్ర బీజేపీలో మంటలు పుట్టిస్తున్నది. శనివారం 9 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో సిట్టింగ్ ఎంపీలున్న సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్ మినహా మిగిలిన అన్ని చోట్లా అసంతృప్తి సెగలు రేగుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తున్నది. హైదరాబాద్ టికెట్‌ను మాధవీలతకు కేటాయించడంపై ఎంతో మంది బీజేపీ నేతలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. బీజేపీలో సభ్యత్వమే లేని వ్యక్తికి పార్టీ టికెట్‌ను ఎలా కేటాయించారని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి హైదరాబాద్ టికెట్‌ను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆశిస్తున్నట్టు చాలా కాలం 2వ పేజీలో

### హర్షవర్ధన్ గుడ్‌బై

- టికెట్ నిరాకరణతో బీజేపీకి కేంద్రమాజీ మంత్రిరాజీనామా
- లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాతో పార్టీలో చిచ్చు
- పోటీ నుంచి తప్పుకున్న అసన్‌సోల్ అభ్యర్థి పవన్‌సింగ్
- నితిన్ పటేల్‌దీ అదే దారి
- తొలి లిస్టులో నితిన్ గడ్కరీ పేరెందుకు లేదు?: ఉద్ధవ్ ప్రశ్న

7





# ఢిల్లీలో తగ్గుతున్న తెలుగు ప్రభ

- జాతీయ రాజకీయాల్ని శాసించిన నీలం, పీవీ, ఎన్టీఆర్.. గత వైభవం ఇప్పుడేది?
- నాయకత్వ లోటును పూడ్చాలి : రేవంత్

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర క్రమంగా తగ్గుతున్నదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహన్ రచించిన 'గవర్నర్‌పేట టు గవర్నర్స్ హౌజ్' పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం ఆవిష్కరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ వంటివారు జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారని, ఆ తర్వాత జైపాల్‌రెడ్డి, 2వ పేజీలో

### మోదీ హామీకి ఐదు నెలలు!

- అమలుకాని పసుపు బోర్డు హామీ.. అటకెక్కిన ఆదిలాబాద్ సీసీఐ పునరుద్ధరణ
- తెలంగాణపై వివక్ష.. నిధుల్లో అన్యాయం.. నేడు ఆదిలాబాద్‌లో ప్రధాని పర్యటన

5

### నేటివరకు జేఈఈ దరఖాస్తు గడువు

6 -7 తేదీల వరకు సవరణకు అవకాశం 5